
# పెళ్ళాన్ని ప్రేమించు




నమిడిపాటి రామగోపాలం

హఠాత్తుగా నరసింహం భార్య తలుపు తోసుకొని చకచకా లోపలి కొచ్చింది. దాంతో అతను చేతిలో వున్న పేక ముక్కల్ని అలా పడేసి, తన ముందున్న చిల్లర డబ్బుల్ని చకచకా ఏరుకొని జేబులో పోసుకున్నాడు. 'ఒస్తానర్రా పనుంది' అనైనా చెప్పకుండా పైగా సిగులేక ముసి ముసి నవ్వొహటి మొగాన పోసుగుని వెళ్ళిపోయేడు. అతనేమీ చెప్పక పోతే పోయేడు గాని, మిగతా నలుగురం ఎందుకు మాట్లాడలేకుండా అయిపోవాలని అనిపించినట్టుంది. "అరె!" అన్నాను. రంగారావు నా చెయ్యి నొక్కాడు. నేనేదో తొందరపడి నరసింహాన్నో అతని భార్యనో ఏదేనా అంటానని గాబోలు రంగారావు భయం. రంగారావనుకున్నది రైటే. నేను 'అరె' అంటున్నప్పటికి ఆవిడ చీరచెంగు ఇంకా గదిలోనే ఉంది. ఆవిడ తటాలున ఇటు చూసి 'ఎవరు అరె అన్నది?' అన్నట్టు మొహం పైకెత్తి "మీ మొహం. మీలో సమాధానం చెప్పే ధైర్యం ఉన్న వాళ్ళున్నారా?" అన్నట్టు తలెగరేసి నిర్లక్ష్యంగా వెళ్ళిపోయింది.

"ఛ! పెళ్ళి చేసుకోకూడదండీ!" అన్నాడు మల్లిక్ తన ముక్కలు కింద బోర్లా పడేసి. 'లేకపోతే ఏమిటీ న్యూసెన్సు? మనం చేస్తున్నపని సుమతీ శతకంలో లేదుగదా అని—ఈ మాత్రం చిల్లర డబ్బుల చీట్లాటనే ఆ సత్యభామ గారు అంత యిదైపోవాలా?" అని ముఖపూర్వకంగా వాపోయాడు.

"వాళ్ళ సంసారానికి ఇతగాడు ఓడిపోతున్న చిల్లరడబ్బులేగొప్పేమోనోయ్. అందులోనూ ఎప్పుడూ మన వాడిది లెదరు హాండాయెను. మనం పంచితే వాడికి పడదు. వాడు పంచితే ఎవడికీ పడదు—ఎందుకుపోనిస్తూ గొడవ?" అన్నాను.

"ఏమన్నా అనండి గురువుగారూ. జీవితంలో ప్రతిక్షణం ఈ పెళ్ళానికి భయపడి నర్సింహం ఎంతకాలం కాపరం చెయ్యగలడు?" అన్నాడు మల్లిక్.

"పెళ్ళానికి భయపడికాదోయ్—పెళ్ళాన్ని ప్రేమించి!" అన్నాడు రంగారావు.

"ఆ. ఇహ అడిగినట్టే. ప్రేమించడానికి ఈ మనింకాళే దొరికిందా? పెళ్ళామైతే. కుపోయెను — ఈమె నుంచి స్వేచ్ఛ రాంపటం నరసింహం కనీస కర్తవ్య."

"అబ్బా—అది కాదయ్యా. ఇందులో శరీర స్పృహా, పరస్త్రీ చైతన్యం, సవతుల మధ్య అసూయ ఇన్నోటి లేవయ్యా కుర్రాడా. ఇతను పేకాట ఆడుతున్నాడని — తెపోకపోయినాసరే — ఆవిడ మనస్సులో బాధపడుతున్నా దనుకో. ఆ బాధ ఆవిడికి లేకుండా చెయ్యడం కూడా ఆవిడిని ప్రేమించడమే అంటాన్నేను —"

నాకు థియరీల మీద నమ్మకం తక్కువ. ఏదెలా జరిగిపోతే దాన్నలాగే తీసుకుంటాను. ఏదో జరగడం, దానికి అర్థం చెప్పడంకోసం వెనక్కెళ్ళి, యింకా వెనక్కెళ్ళి ఆ వ్యక్తి చిన్నతనంలో ఎలాంటి వాతావరణంలో పెరిగాడో ఏ ఆయా దగ్గర ఏ పాలు తాగేశాడో ఆరా తీసేసి "అల్లా చెప్పామరి! అందుకే యిదీ!" అని అరచెయ్యి వెనక్కి విరిచే శ్రీకృష్ణుళ్ళంటే నాకు భయం.

"ఆహా! ఏమి సమర్థన! దీని ప్రకారం ఇంకో స్త్రీతో సంబంధం వుండీ కూడా పెళ్ళాన్ని ప్రేమించడం సాధ్యమే కద!

ఇంత మర్యాదగా లేదేమోనండి" అని రంగారావును వెక్కిరించాను.

"రమాకాంతం మేష్టారు మాట్లాడటం లేదు. ఆయనేదంటే దాంతో నే రెక్కించి విస్తాను. అంటే అఫ్‌కోర్స్ — పాలసీ మేటర్స్ కాదనుకోండి—ఈ నరిసింహం సత్యభామగారు; అంతవరకూ సుమండీ" అని మల్లిక్ బాసిపట్టు వేసుక్కూర్చున్నాడు.

రమాకాంతం చిరునవ్వు నవ్వాడు. సిగరెట్ నుసి దులిపి చిరుహాసాన్ని చిద్విలాసంగా చేసి "నేనూ పెళ్ళాన్ని ప్రేమించేవాళ్ళలో కే వస్తానోయ్" అన్నాడు.

"అయితే మరి నే వెళ్ళొస్తానోయ్. మీ అందరూ పెళ్ళాలున్నవాళ్ళు. వీలయితే ఇక్కణ్ణుంచేవాళ్ళని ప్రేమించుకోండి" అని మల్లిక్, కష్టపడి వేసుకున్న బాసిపట్టు విప్పేసి లేవబోయాడు.

రమాకాంతం మందహాసంలో ఏదో ఉపన్యాసం ఇచ్చేధోరణి కనబడుతోంది. కనీసం ఓ వృత్తాంతమైనా చెప్పక పోతాడా అని ఆశగా ఉంది. ముఖ్యమైన ఆడియన్స్ మల్లిక్. అతను వెళ్ళిపోతే మేమంతా మల్లిక్ చెప్పినట్టు ముగ్గురం ఒకే సెక్ట్. రక్తిగట్టదు. అందుచేత అతన్ని జెబ్బపట్టుకు కూచోబెట్టేను.


"పెళ్ళాన్ని ప్రేమించడం సంగతలా వుంచి చూశావూ! దాంట్లో ఒక చిన్న కమ్ముకుందోయ్. ఇతరుల దగ్గిర ఏది ఎలాగా రమో ఏది బూతో స్పష్టంగా చెప్పగలం; విర్పాటుగా వేరు చేసుకొని అవసరమైనంతవరకూ ప్రదర్శించగలం. భార్య దగ్గర కొచ్చేటప్పటికి వాటిమధ్య తేడా వెంట్రుకవాసంత అయిపోయివిడదీసుకోలేక రెండూ కలగాపులగం చేసేస్తాం."

"ఏమిటో, అంతా మీ బైనామియల్ థియరమ్‌లా గొడవగాఉంది మేష్టారూ!" అన్నాడు మల్లిక్ తల గోక్కుని.

"నాకూ మొదట్లో అట్లాగే ఉండేది. శాపమో వరమో గాని, అప్పట్లో నా కొచ్చిన అపర్చ్యూనిటీస్ రంగారావుకొస్తే శత–మానం దాటివుండేవాడేమో!"

మల్లిక్ "శత – మానా"నికి నవ్వాడు. "అయితే, గురువుగారు, శీలమే కాపాడుకున్నానంటారా, మానం కూడానా?"

అందులో వెటకారం రమాకాంతానికి తగిలినా అతను చెక్కు చెదరలేదు. "మానం కాపాడుకోవలిసే వచ్చిందోయ్, ఎప్పుడూ కూడాను. ఒకనాడు, దీనమ్మా సిగాతరగా, మూడు పరీక్షలు వొక్కరోజునే తగలడ్డాయయ్యా."



"మూడా?.. అంటే–ముగ్గురమ్మాయిలు వొకరోజునే వలచానండీ అంటూ తగులుకున్నారేమిటి, కొంపదీసి?—సారీ, తటస్థ పడ్డారేమిటి?" అన్నాడు మల్లిక్ కవ్వించడానికన్నట్టు.

"ఏబ్‌సర్డ్!" అన్నాడు రంగారావు అసూయ ధ్వనించే కంఠంతో, పైగా నా వేపు చూసి నన్ను తనకి వద్దత్తుండమని తనతోబాటుగా నన్నూ అసూయ పడమని తలెగరేశాడు.

నాకేం వొరుగుతుంది?

సరే. ఎవరు చెప్పమని వొత్తిడి చేస్తేనేం; చెబుతున్నప్పుడు ఎవరు అడ్డు తగిలేనేం; ఆ తరవాత రమాకాంతం చెప్పిన కథ యిదీ.

* * *

1961 నాటిమాట—అప్పట్లో బెజవాళ్లో ఏదో దిక్కుమాలిన హైస్కూల్లో ఫస్టు అసిస్టెంటుద్యోగం వెలిగిస్తున్నా నన్నమాట. హఠాత్తుగా ఓ రోజున ఆ స్కూల్ హెడ్మాష్టరు పూర్తిగా దిక్కుమాలినవాడై దేవుడి దగ్గిరికెళ్ళిపోయేడు. నేనే గదా తరవాత హెడ్మాష్టరు గావలసినవాణ్ణి అని నేను యిదవుతూ వుండగానే ఆ ప్రాంతంలో కొంచెం దన్నున్న మేష్టారింకొహాయన, ఈ ఫస్టు అసిస్టెంటుగారు నే నుండగా, ఫలానా పరీక్ష ప్యాసు కాకుండా హెడ్మాష్టరెలా అవుతాడంటూ పై అధికార్లకి కాయితాలు పంపేరు. దాంతో అతని మొర తక్షణం వినకపోయినా, నాకు ఓ తాఖీదు పంపేరు. "గబుక్కున పరీక్ష ప్యాసవుతావా; లేకపోతే దించమంటావా?" అని.

అందుకు, వెళ్ళేనన్నమాట. గుంటూరు, మొదటి పరీక్షకి. వింటున్నావా, రంగారావ్!

సరే; పొద్దున్న పరీక్ష రాశాను. ఒకళ్ళో ఇద్దరో ఫ్రెండ్స్ వున్నారు చూడ్డానికి. ఎండలో ఏం వెళతావని నిద్దరేచేకచూసుకుందామని హోటల్లో తీసుకున్న రూమ్‌లో పడుకున్నానన్నమాట.

తలుపు దబదబా కొడుతున్నట్టొచ్చి కలతో తెలివొచ్చింది ... కలగాదు. ఎవరోనిజంగానే తలుపు కొడుతున్నారు. ముందుగా "వస్తున్నా" అని కేకేసి కిటికీ తలుపు తెరిచేను. ఎండ!

వాచీ చూసుకున్నాను. మూడున్నర! నాలుగైనా లేదు ఆరైనా లేదు; రాత్రి పదైనా కొన్ని వూళ్ళలో గాడ్పు తగ్గదసలు.

వడగాలి కెరటం తగిలి మొహం మండి ఎవరో అనవసరంగా తిట్టినట్టయింది. భయంతో కిటికీ మూసేను. ఇంత ఎండా మరిచి నేనిద్దరపోతూవుంటే బంగార్లాంటి నిద్ర పాడుచేసి దీన్ని జ్ఞాపకం చెయ్యడానికి పనిగట్టుకుని ఇంత ఎండలోనూ కష్టపడి ఇంతదూరం వొచ్చిన మహానుభావులు, పుణ్యాత్ములు ఎవరో! .. క్షణంసేపు విసుక్కున్నాను. బహుశా ఆ క్షణమే మంచిని మించి చురుగ్గా వొక్క గొంతుక గొంతెత్తి తలుపు తెరిచేను.

"రమాదేవి!

వెనక్కి తిరిగిపోయాను. ఒహొహొ; నా కావిడతో వున్న పరిచయం,

స్నేహం, అసలికి నా నిద్దర మొహం ఫస్టు హేండ్‌గా చూపెట్టటాని కంగీకరించ లేదనుకుంటాను. అనుబంధ తట్టాకపు ఆఖరు సోపానం దిగేవరకూ అసలు స్వరూపం చూపించడానికి బుద్ధి పుట్టదు కాబోలు. మరి ఇంత ఎండలోనూ తిరిగొచ్చికూడా ఆవిడ అప్పుడే విడిన మల్లె పువ్వులా ఫ్రెష్‌గా వుండగలగడంలో రహస్యం ఏమిటో!

'రహస్యం ఏముందీ! నేను దినమూ లక్స్ టాయిలెట్ సోపునే వాడుదును. అది మీకు కూడా' అంటుందేమో. హతోస్మి. ఆవిడ సుప్రసన్నంగా వుండడానికి చేసిన స్వల్పదరహాసంలో కూడా ఆవిడ ముక్కు సంపంగిలాగా బుగ్గలు గులాబీల్లాగా వింతగా ప్రకాశించి పరిమళించేయి.


భళిరా, ఈమె సౌందర్యం! నాటికీ నేటికీ, అరగదియ్యని సబ్బుబిళ్ళలా మున్నగా గట్టిగా వుండి పోయిందే, ఈ రమాదేవి! అనిపించింది—

తువాలు అందుకుని మొహం ఆవిడ వేపు చెప్పీచెప్పనట్టు పెట్టి "కూచోండి, వొస్తాను" అని బాత్రూమ్‌లోకి ఎళ్ళేను.

మొహం కడుక్కున్నాను. పంపులోంచి వచ్చే నీళ్ళు నిర్దాక్షిణ్యంగా వేడిగా వున్నాయి. కర్మకాండ ముగించి అద్దంలో చూసుకున్నాను. నిద్రమీద పొంగి నిండుగా కనబడుతున్న మొహం ఎండలో రక్తమంతా పోసుకుని పడుచువాడి కోరికలా ఎర్రగా కఠినంగా వుంది. కళ్ళు చిన్నవై సన్నవై పోయాయి. ఛా; యిలాంటప్పుడొచ్చిందేమిటీ రమాదేవి! కొంచెం పొద్దుపోయాక; పోనీ పాలక రారాదూ!

గదిలో అడుగు పెట్టేను; రమాదేవి మాట్లాడ్డం మొదలు పెట్టింది. నేను దువ్వెన తీసి అద్దం దగ్గరకెళ్ళిపోయి చెరిగిన క్రాపు సరిచేసుకుంటూ చెదిరిన ఆలోచనల్ని కూడగట్టుకుంటూ రమాదేవిని నా ఆలోచనా పరిధిలో బిగించుకుంటున్నాను.

'వచ్చేననుకోండి; మీ రూమ్ కనుక్కుందికి!...వసంత విహార్లు ఈ వూళ్లో మ డున్నాయిట. నాకేం తెలుసు? రిక్షా ఎక్కి వసంత విహారుకి తీసికెళ్ళమంటే మ దిక్కడికే తీసుకు రాకూడదమా, చె నాడు! ఆ రైలు స్టేషన్ దగ్గర కా హోటలుకి తగలడ్డాడు. ఒరే నా నా, నేను వసంతవిహార్ లాడ్జింగ్ హౌ కి వెళ్లాలి; అంచేత శాకాహార భో న-ఫలహార-విశ్రాంతి-శాలకి-తీసికెళ గా అని చెప్పేను. అక్కణ్ణించి సరే నమ అంటూ కొత్తపేట, వాడి మొహం పేట ...అక్కడికి లాక్కెళ్ళేడు. తీరా



భమిడిపాటి రామగోపాలం

మోసి కనుక్కేసరికి ఇది లాడ్జింగే గాని మాంసాహార భోజనశాలట... మీ గతి నాకు బాగా తెలుసుగా, మొద నుంచీ ఒక మాట – ఒద్దన్నమాట; ఒక కు - వంకాయ వేపుడు కూర; ఒక ణం "నువ్వు చాలా మంచి" బాణం దా! — అప్పుడు ఆ హోటలతను ఆడకూతుర్ని ఎండలో ఇంత సేపు ప్పుతావా అని ట్టిగా నాలుగు చీవాట్లు పెట్టేసరికి ఇక్కడికి లాక్కొచ్చేడు ండలో ఇంతదూరంతిప్పి చంపినందుక మీదగ్గిర రిక్షాడబ్బులు వసూలు చెయ్యా వాళ."

నేన నవ్వుతుంటూ "పోన్లెండి ఇస్తాన మహా అయితే రూపాయిన్నరో రెండో ఇచ్చుంటారు" అన్నాను.

"చాల్చాల్లెండి సరసం ... ఏమిటండీ యింకా నిద్ద పోతున్నారా?"

అప్పటికి నా పొరపాటు తెలిసింది.."

ఆరేళ్ళయింది రమాదేవీ నేనూ ఆ రోజున కలుసుకొని. అక్కడ ఆ గుంటూర్లో అలా మళ్ళీ కలుస్తామని అనుకోలేదు. ఆ మాట కొస్తే అసలు విడిపోతామనే ఎవ్వరూ అనుకోలేదు.

ముందు రోజునే హోటల్లో రూమ్ తీసుకుని సాయంత్రం గవర్నమెంట్ వుమెన్స్ కాలేజికి వెళ్ళి నా నెంబరు ఏ హాల్లో ఏ బెంచీమీద వేసేరో చూసుకున్నానుగా. వెస్టు గ్యాలరీలో కింది నుంచి మూడో వరసలో మధ్యన వేసేరు నన్ను. పరీక్ష తొమ్మిది గంటలకిట. ఏ పరీక్షకైనా పావుగంట ముందుండడమే అలవాటు. ఎనిమిదిమ్ముప్పావుకే సీట్లో చేరేను. అటూ యిటూ ఎవరూ రాలేదు. పైకీ కిందికీ చూసేను. గేలరిలో పైన ఆఖరు వరసలో నించుని నవ్వుతూ విష్ చేసేడు కామేశ్వరరావు. అతనూ నేనూ విజయనగరంలో క్లాస్ మేట్సు. అతనూ ఈ గుంటూర్లోనే ఎలా తటస్థ పడ్డాడా అని ఆశ్చర్య పడుతూనే వున్నాను; ఇంతట్లోకే కింది నుంచి వెయ్యి రకాల-పువ్వుల లగలువు గుబాళింపుతో వొచ్చేసింది రమాదేవి. "ఓహో మీ పక్కనే నండోయ్, నేను!" అన్నాది, పలకరింపులోనే చిలిపినవ్వు వొలకబోసుకుని.

నా నోటి మీదుగా 'అరె!' అన్న రెండక్షరాలూ ఆక్షణం విని, నా మొహం మీద, ముఖ్యంగా ఎక్కువ తెరుచుకున్న నా రెండు కళ్ళమీద; చూపు నిలిపి, కామేశ్వరరావు గమనిస్తున్నట్టున్నాడు "ఏమిటీ అదృష్టం! ... మళ్ళీ ఇన్నాళ్ళకి-ఇన్నేళ్ళకి" అన్నాను.

"ఆఁ ఆఁ — ఆగండి పూర్తి చెయ్యకండి పళ్ళూడిన ముసలిది కుచ్చిళ్ళను సవరించుకొంట అన్నొస్తుంది కదూ, దాం తరవాత? అమ్మబాబోయ్ అది నామీద ప్రయోగించకండి" అని పకపకా నవ్వేసి, నిజానికి అదృష్టం నాదికదండీ-" అన్నది రమాదేవి.

కా మేశ్వర్రావు దగ్గిరిగావో చేతులు కలిపి పలకరించి, "నా శ విరాశేన్రా యింక!" అన్నాడు.

"ఏమిట్రా నీ ఆశ?"

"మరేమీ లేదు. ఆ ఇన్విజిలేష కి వొచ్చే అతను మనకి తెలిసినవ డే కదా; హాయిగా నిన్ను నా పక్క నన్ను నీ పక్కకో మార్పించుకుం మనకున్నాను. ఈవిడ పక్క చేర ఇంక నువ్వొప్పుకుంటావా!" అన్నా .

"అయితే కామేశ్వర్రావూ! నీ రి గానీ, ఇన్విజిలేషన్ కొచ్చే అతను లి సినవాడైనప్పుడు ఇంక నా ప్రమే దేనికిరా! నువ్వెక్కడున్నా గుప్పె ఫు తెచ్చుకోగలవు! (మార్కులు) అ ఖ వొడ్డించేవాడు మనవాడైతే కొ స ర సలో కదా కూర్చోవాలి; సరే, రి పోయింది! నిన్నెలాగూ గేలరీ చి న్న వెయ్యనే వేసేరు!"

"పోన్లేరా!— ఏమి రమాదేవిగ రా నమస్కారం! జ్ఞాపకం వున్నామా

పరే; పరీక్షల్లో నా పక్కన కూ వాళ్ళన్నదూ చెడిపోలేదు. అప్ప అప్పుడూ రమాదేవికి నోటితోనూ స్త కాల్లో గుర్తులు పెట్టి కాపీలంది మూడు గంటలూ కూర్చుని రాశ ను. నా మాటలు సరిగ్గా అర్థంగాక, స్త కాల్లో గుర్తులు ఎక్కణ్ణించెక్కడికో రం గాకరమాదేవిస్వంతపైత్యంకొంతజ సి రాసినట్టుంది. 'మధ్యాహ్నం మీర టే మీ రూమ్ కొచ్చి పేపర్లు వా ్యా చేయించుకోవాలండీ-మీ అ స్ చెప్పండి—" అన్నాది రమాదేవి నే నేదో యాదాలాపంగా, ఒస్తు దా రీ మిత్లు అన్నట్టుగా వసంతవి రు, రూమ్ నెంబరు ఆరు అని చెప్పే ను. అప్పుడావిడ అంతమందిలో నూ పక కా నవ్వేసి ఏమిటండీ మీ పరధ్యా ! నే నొస్తానంటే అయ్యో మీ రా డ మేమిటి నేనే వొస్తాను; మీ ఎడ్ర వ్వ మని మాటవరసకైనా అన్నారు గా !' అని; "సరేలెండి; మా చుట్టాలింటికి మీ రావడం దేనికి; మీ హొటలుకి నే నొస్తాను!" అన్నది.



ఇప్పుడిలా ఇంత ఎండలో ఆవిడ ఇన్ని వీధులూ తిరిగి తిరిగి వస్తే అక్కడి నిలబెట్టి మాట్లాడించడమే కాక పోనీలే రిక్షాడబ్బులు ఇచ్చేస్తాననడం ఆవిడ కష్టంగానే వుంటుంది.

"సారీ మిస్ రమాదేవీ! మిమ్మల్ని చాలా శ్రమపెట్టేను ... అయినా అంత ఎండకన్న ఎరుగనట్టి రాచముద్దుల గున్నవి కాదుగదా" అని నేనూ పెంకె తనంగా నవ్వి 'ఒస్తానండండి. మంచి కూల్డ్రింక్ తెప్పిస్తాను. అంత మంచివి కావనుకోండి; ఏదో-మనం వెళ్ళక్కర్లే కుండా ఒస్తాయి" అని గదిలోంచి ఇవతలి కొచ్చేను. వరండాలో ఎవ్వరూ లేరు.

చకచకా మెట్లుదిగి కిందకొచ్చి ఆర్డర్ చేసి పైకి వెళ్ళేసరికి రమాదేవి మంచంమీద మఠంవేసుకు కూచుని నా పిక్టోరియల్ డైరీ తీసి చూస్తోంది.

అది కొనుక్కోడం పొరపాటేనని ఆ సంవత్సరానికి నూటపైళ ఒకటోసారి అనుకున్నాను. రోజూ అది రాయడం కోసం నేను పెట్లోంచితీసి పైన పెట్టకా తప్పదు; ఎవరొస్తే వాళ్ళు దాన్ని బొమ్మలకోసం అనిమిషతో చూడక తప్పదు. బొమ్మలు చూసేవాళ్ళు అ పక్కనే రాసున్నది చదవరని నమ్మక మేమిటి!

"బొమ్మలు బావున్నాయండీ! గవర్న

...ంటు పచ్చికేపనా ఫంపే!" అని తాను చూస్తున్న పేజీ (జూన్ 20) నుంచి అర డజను పేజీలు ఒక్కసారిగా తిప్పేసింది. ఇహ నేనే ఆరోపణ చేసినా చెల్లదన్న మాట.

"రాసింది ఎంకా బావుంటుంది. చూశ్శేక పోయారా?" అన్నాను. రాసిన రాత విషయం ఆవిడకి జ్ఞాపకం చెయ్యడం ద్వారా తాను చదివిందీ లేందీ వంకర టింకరగా కనుక్కుందామని గాబోలు.

"రాసిందేమో గాని ... రాత బావుందండీ" అని పుస్తకం నేను తీసుకుంటానేమో అన్నట్టు ముందుకి వంగి కూర్చుంది. ఆ కూర్చోడంలో ఆమె శరీరంలోని చిలిపి వంపులు కనబడి కళ్ళూ మనసూ పని చెయ్యడంలో నా నోరు మూతపడింది.

జూన్ 20; ఆ రోజు పొద్దున్న పరీక్ష నుంచి రాగానే రాశాను. ఆ డైరీలో ఒక్కొక్క పేజీలో ఏడురోజుల సంఘటనలు ఇముడ్చాలి. నిజానికి ప్రతిరోజూ పేజీలో రాసుకోవలసినంత విశేషం ఏమీ జరగదు. ఏదేనా జరిగింది రాసుకోవాలంటే పేజీలో ఏడోవంతు ఎక్కడేనా సరిపోతుందా? రాయవలసిందేమీ జరక్క కొన్ని నెలలు ఖాళీగా వుండిపోతాయి. కాని రాసే రోజొస్తే వారాలు వారాలు నిండిపోతాయి.

జూన్ 20. అని వున్న చోట మొదలు పెట్టి రాసింది నాలుగు పేజీలు ఆక్రమించుకుంది. చాలాకాలం తరవాత రమాదేవి పునర్దర్శనం అదృష్టం నాదని నేనంటే తనదని ఆమె అంది. ఒక్కసారి, పాతరోజులు — రాజమండ్రిలో ... బియ్యేడీ చదవడం; మేమిద్దరం గోదావరి గట్లుంట షికార్లు; ఇంగ్లీషు సినిమాల కెళ్ళడాల్లూ, ఆదివారాలు యిద్దరం కలిసి ఏ కొబ్బరిలంకకో, అమలాపురానికో, కొవ్వూరికో మాయమైపోతూ వుండడం; మా విహారాలనీ, వ్యవహారాల్నీ మనస్ఫూర్తిగా ఆమోదించి ప్రోత్సహించే రాజుగారూ వారి ధాన్యం మిల్లూ—అన్నీ జ్ఞాపకం వచ్చాయి.

ఆ అప్పట్లో ఒక చిత్రమైన సంఘర్షణలో పడ్డాను. అది సంఘర్షణ అనే సంగతి నాకు తెలియక ఒక తమాషా అయిన మనస్తత్వంలో పడిపోయాను. అదెలాటిదంటే ఇప్పుడు పొడిమాటల్లో చెప్పడం కష్టం. థియరీ ఆఫ్ ఇండక్షన్ ఫ్రాయిడ్‌కి తెలిస్తే ముందుగా మనస్తత్వశాస్త్రంలో దానిమీద చర్చించేవాడేమో.

మా బియ్యేడీ బేచ్ లో ఇంగ్లీషూ, లెక్కలూ తీసుకున్నవాళ్ళం మొత్తం ...భయ్యాను మందిలో ముచ్చటగా ముగ్గురే లేడీ స్టూడెంట్సు. రమాదేవి నాతో అధికమైన చనువుతో ఉండేది. దాపు అయిదు నెలలూ నా పక్కనే ఉండేది. మిగిలిన ఇదరూ అసలు మగవాళ్ళతో కలిసి తాము చదువుకుంటున్నా... చైతన్యం కూడా లేనట్లుండేవారు. పలకరిస్తే ఘట్టుపారం అమ్మాయిల్లా ముడుచుకుపోయే...ళ్ళు.

నాకూ రాధకి కొత్తగా పెళ్ళైంది. ...నవాయిపేట్లో కొత్త కాపురం. కొబ్బరిచెట్లగాలీ ఇంటివాళ్ళు మాకోసం ప్రత్యేకంగా వదిలిన డాబా మీది గదీ— ...సేరంతా నునులేత ఆకుపచ్చ రంగు ...కనబడేదనుకుంటాను. మహా సరదాగా ఉండేవాణ్ణి. రాత్రయితే ఎప్పుడు తెల్లవారుతుందా అనీ, పగలైతే ఎప్పుడు రాత్రవుతుందా అనీ మహా ఆదుర్దా పడిపోయేవాణ్ణని జ్ఞాపకం.

నాకెంత సరదాగా ఉత్సాహంగా ఉండేదో రాధ కంత కొత్తగా మొహమాటంగా ఉండేది. నా సరదాకి, ఉత్సాహానికి రమాదేవే కారణమని తెలియనంత పారవశ్యంలో ఉండేవాణ్ణి. నాలో కావలసినంత శృంగారభావం, మృదువైన హాస్యం, చొరవా, చెవుల్లో గుసగుసలాడుకోడుకు తియ్యటి పోనుకోలు కబుర్లూ నాకు రమాదేవి సరఫరా చేసేది. ఆవిడ నాకు నేర్పిందని గాదు నా తాత్పర్యం. అవన్నీ అక్కడ పుట్టి పెరిగేవి. ఆ తెచ్చికోలు ఉత్సాహంతో రాధను మైమరపించి గెల్చుకొని ఆమెకు నా పట్ల విశ్వాసం, గౌరవం, భయం, ఆపేక్ష ఆర్జించుకొన్నాను. రమాదేవి నన్ను బులిపించి మురిపించి చీవాట్లుపెట్టేది. చిన్న చిన్న దెబ్బలు కొట్టేది. తొడపాశాలు పెట్టేది, నవ్వించి రెచ్చగొట్టేది. పరుగెత్తి వెంట పెట్టించుకొనేది. ఎప్పుడు చూచినా ...నామెని ఏదో చెయ్యబోయినట్టు మొహం కృత్రిమమైన భయంతో చూపేది. ఓ పక్క రానుకు పూసుకు తిరుగుతూ నేను ఆ చొరవ సద్వినియోగం చేసుకోవడం లేదని గుర్తు చేసేది. ఆవిణ్ణి నేను చాలా నిర్లక్ష్యం చేసేవాణ్ణి. చెయ్యాలనికాదు; పరధ్యానమే; భార్యాధ్యానమేమో ఒక వేళ. ఏమైనాసరేఆవిడ నన్ను "ఏడిపించడం"—అదే నవ్వించడం—మానలేదు. ఏదేనా చిన్న కథలో అయితే, అదది తాను నవ్వించిన మొగవాడు ఎంతకీ దారికి రాకపోతే వాడిని పురుగు కింద జమకట్టడం లేదా హఠాత్తుగా పుత్రప్రేమ చూపించడం మామూలు. అలా చెయ్యలేదు రమాదేవి.

పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లోనూ, ప్రొఫెషనల్ కోర్సుల్లోనూ ఇలాంటి చనువూ, ఫ్రీడమ్—కొంత వుండడం నేను బాగా యెరుగుదును గాని ఇంతలాగ ఆకర్షణకి పూనుకోడం అనుభవం అయినా అవగతం కానంత పరధ్యానంలో పడ్డానే అని ఈ జూన్ 20వ తేదీని చింతిస్తున్నాను—క్లాసులో, ఊళ్లో యెలావున్నా సిటిజన్‌షిప్ క్యాంపుల్లో మహా జోరుగా ఉండేది. నా ఉపేక్షంతా కట్టుబాటుగా సంయమవిద్యగా స్వీకరించే వాడినీ. రోజూ చూస్తున్న మొహాన్నే పైచోటుదూరంగా ఎక్కడో చూస్తే కలగని రసోత్పత్తి ఏదో కలుగుతుంది గాబోలు. అక్కడినించి మురిపెంగా గారంగా పెట్టింది మొహం.

ఆ డైరీలో అవన్నీ రాశాను జూన్ 20 తేదీని. జూన్ 20వ తేదీ క్రింద 1958 డైరీ తీసి చూస్తే వాటన్నిటికి మెటీరియల్ షేప్ ఉంటుంది. కాని ఇప్పుడు నేరానుకున్నది ఎంతఅందంగా పరిపూర్ణతగావుంది! అని మురిసిపోతూ మండు టెండలో వెచ్చటి ఫాన్ గాలిలో కూడా మధురమైన కోరికలు కోరుకుంటూ నిద్రపోయాను.

కబుర్లు చెప్పుకుంటూ టిఫిన్ తీని కూల్ డ్రింక్స్ తాగేం. తరువాత కూడా

కబుర్లు చెప్పుకున్నాం. గోడకి రెండు దిండ్లు జారేసుకుని నేను సగం మంచం మీద ఏటవాలుగా పడుకున్నాను. రమాదేవి మిగిలిన సగం మంచం మీద కాసేపు మఠం వేసుకుని కాసేపు కాళ్ళు జాపి కుర్చీమీద పెట్టుకుని కూర్చుంది. ఇంత దగ్గరగా ఇంతసేపు, ఇన్నాళ్ళ తరవాత కూచోడం, ఈ ఆత్మీయత, పొద్దున్న పేర్లు కాపీలు కొట్టుకోడం; ఇదంతా ఎంతో బావుంది అడగ వలసిన వరం, అడగ వలసిన తరుణం ఇది. చెయ్య వలసిన చొరవ చెయ్యవలసిన సమయం ఇది. తయారవుతున్నాను. రమాదేవి మాటలు కాదంటుందన్న భయం ఎప్పుడూ లేదు!

టైమ్ చూశాను, ఇంత సేపటికి. ఐదూ, నలభై నిమిషాలు.

"ఏం; బోరుకొడుతున్నానా, పోమ్మంటూరా ?"

నేను చటుక్కున ముందుకొంగి, చెయ్యడ్డం పెట్టి "ఛీఛీ – ఎవరన్నారు ?" అన్నాను.

"మరి వాచీచూసుకోడం, ఆవలించడం, ఇవన్నీ ఏమిటి ?" వకపకా నవ్వింది.

"ఆవలించలేదే !"

"పోనీ వాచీ చూడ్డం—"

"అదా ? సినిమాకి వెళ్దాం అనుకున్నాను–"

"నే ననుకోలేదే !"

"నేననుకుంటే ఒక్కడిని వెళ్దామను కుంటానా. మీరూ వస్తారు."

"సినిమా నుంచొచ్చి నేను మా వాళ్ళింటికి వెళ్ళడం కష్టం. వాళ్ళు ఎక్కడో లోపలి వాటా. తలుపు తియ్య డానికి ముందు వాటాలవాళ్ళు విసుక్కుంటూరు"

"అక్కడికి మీరు వెళ్ళనే వద్దు–"

"మరి ?"

"మీరిప్పుడేరిక్షాలోవెళ్ళిమీవాళ్ళతో ఊరికెళ్ళి పోతున్నానని చెప్పేసి సినిమాకి రండి. అక్కడ్నుంచి సినిమా అయ్యి పోగానే యిక్కడికొచ్చేద్దాం. ఇక్కడే భోంచేసి–"

"భోంచేసి– ?" కొంటెగా చూసి నవ్వుతోంది.

"అదే; భోంచేసి, ఇక్కడే పడుకుని, పొద్దున్న ఎవరి ఊరు వారు వెళ్ళొచ్చు."

"మా వూరికి రాత్రి పదకొండున్నరకి రైలుంది."

"అంతరాత్రప్పుడు వెళ్ళిపోనక్కర్లేదు. రాత్రి కిక్కడ హాయిగా–"

"చూద్దాం. ఇలాంటి రాత్రుళ్ళు ఎన్ని స్పెండ్ చెయ్యలేదు కనుక !"

"స్పెండ్ చేసేం గాని ఇలాంటి రాత్రి కాదుగా !"

తలుపు దగ్గర అలికిడైంది. ఒకడవాలా బంట్రోతు కనబడ్డాడు. "నమస్కారం అమ్మగారూ !" అన్నాడు.

నాకేం అర్థం గాలేదు.

"ఏం పోతరాజూ ?" అన్నది రమాదేవి.

"అయ్యగారు జీపేసుకుని వచ్చా రమ్మా. కిందున్నారు."

"నేను రేప్పొద్దున్నవస్తాను. మీ రెళ్ళండి" అంది రమాదేవి నవ్వుతూ. మొహంలో ఏదో బెదురు కనిపిస్తోంది.

వాడు వెళ్ళాడు.

"ఎవడీ కపోతరాజు ?"

"మా బీ. డీ. వో. బంట్రోతు."

"బీ. డీ. వో. ఎవరు ?" అన్నాను.

"అబ్బబ్బ ! – నేను వర్క్ చేసేది జడ్. పి. హైస్కూల్లోనండీ బాబూ ! మా చుట్టూ బీడీవోలూ జడ్. పి. అధికార్లూ, అనధికార్లూ అన్నిరకరకాల కార్లూ పరిభ్రమిస్తూ వుంటాయి !"

"ఎక్స్‌క్యూజ్మీ –" అంటూ రేయాన్ శ్లాక్ షర్టూ, ఖాకీ ప్యాంటూ తొడుక్కున్న ఒక నీటైన యువకుడు గదిద్వారం దగ్గరి కొచ్చాడు.

అతన్ని చూడగానే రమాదేవి నిలబడి "గుడ్ మార్నింగ్ సార్, రండి" అన్నది.

అతను రాగానే "వీరు రమాకాంత్ గారని మా రుచాలా ఆప్తులు, క్లాస్‌మేట్ కూడాను."

"గ్లాడు టు సీయూ... రేపు జి. ప్. పీ. సెక్రటరీ, డియ్యీవో మనూరొస్తున్నారు. మీరు రిటర్న్ జర్నీకి జీప్ పంపమన్నారని వస్తే; వాళ్ళు కనబడి ప్రోగ్రాం చెప్పేరు. పొద్దున్న టెలిగ్రాం యిచ్చేరుట..."

"నేను పొద్దున్నే వస్తాన్లెండి."

"మేం రాత్రే వెళ్ళిపోతున్నాం. మీరు మాతో అయితే వాళ్ళొచ్చేలోగా విలేజ్ చేరగలరు. పొద్దున్న ఫస్టు బస్ లో వచ్చినా మీరు తెనాల్లో కనెక్షన్ దొరక్క బాధపడతారు. టైమ్‌కి చేరలేరు."

"అదికాదు సార్. వీరూ నేనూ ఎనిమిదేళ్ళకు మీటయ్యాం. సినిమాకి వెళ్ళి పదకొండున్నర ట్రయిన్‌కి తెనాలొచ్చి అక్కణ్నించి పొద్దున్నే ఫస్టు బస్ లో వస్తాగా! మీరెళ్ళండి. సారీ. మీరు జీప్ నాకోసం తీసు కొచ్చినట్టున్నారు–"

"మేమూ వెడుతున్నాంగా, సినిమాకి ! పదిగంటల కిక్కడి కొచ్చి పికప్ చెయ్యమంటారా?"

"ఎందుకులెండి సార్. నే వస్తాగా ! మీరు వెళ్ళండి. నే నెలాగో ఎనిమిది లోపల కొల్లూరు చేరుతాను."

అతను వదలేదు. "ఇంత దూరంవచ్చి నేను వేరే, మీరు వేరే ఎందుకు రమాదేవి. తీరా మీరు ఏ.బస్సో ఫెయిలై రాలేకపోతే చాలా కష్టం. రేపొద్దుట వాళ్ళ యన్‌క్వైరీ ... మీరు లేకపోతే అంతా బూడిదలో పోసిన పన్నీరయి పోతుంది. మీ రెప్పుడు రమ్మంటే అప్పు డొచ్చి పికప్ చేస్తాను. చెప్పండి."

రమాదేవి క్షణం ఆలోచించింది. "ఇప్పుడే వెళిపోదాం పదండి... సినిమా మానేస్తాను !"

"ఓ. కే !... క్రింద వెయిట్ చేస్తాను త్వరగా రండి; గుడ్ బై జెంటిల్‌మన్," అని బూట్లు టకటక లాడించుకొంటూ వెళ్ళాడు.

"యూనో లెస్ లోగ్ !" అంది రమా

లేచి మంచం మీదనుంచిలేచి. అంతే అదే వీడ్కోలు.

* *

ఈ నగాచి నక్కలపాలు చేసినట్టయింది. అక్కడనేను కూడా ఐదునిమిషాలకంటె ఎక్కువ ఉండలేక పోయాను. గబగబా బ్యాగ్‌లో బట్టలూ అవీ సర్దేసుకొని కిందకెళ్ళి హొటలు బిల్లిచ్చేసి బైటకొచ్చి రిక్షాకోసం ఫుట్‌పాత్ మీద నిలబడ్డాను. ఏదోజరిగింది.. జరగాల్సింది జరగలేదు. అదేజరిగింది.. పూర్తిగా ఈ ఆఘాతాన్ని భరించే శక్తి లేనట్లుంది. రమాదేవి అల్లక్కడదాకా వెళ్ళి వాళ్ళని ఏదో చెప్పి మోసగించి ఏ హొటల్లు కొస్తుందేమో. వాళ్ళ బంధువులింటికి తనసామాను కోసం వెళ్ళుతుంది, జీప్ మీద. అక్కడ ఏదేనా సాకు చెప్పి వాళ్ళని పంపించే సమర్థతవుంది ... వాళ్ళలెక్కడో

"...బావా!" అన్న పిలుపు,పరిచితమైన గొంతుక.

"శాంత కాదూ ?" అనుకుని పక్కకి తిరిగాను.

"అదేమిటి బావా! తప్పుడే మర్చిపోయావా ? నేనే !"

"అబ్బబ్బా! మరిచిపోలేదే! మీ ఊళ్ళో ఉంటున్నారా?" నాకాశ్చర్యంలో నోటమాట రావడం లేదు... ఛీ రెండ్రోజులూ హొటల్లో వుండిపోయానే—

"ఉండు" అని రిక్షా అబ్బికి డబ్బులిచ్చి దిగింది.

"ఎక్కడికో బయల్దేరినట్టున్నావు!" అన్నాను.

"ఎక్కడికీలేదు! బజారుకే. రా, వెళ్దాం."

ఇద్దరం నడుస్తున్నాం. "ఎప్పుడొచ్చేవు? చేతిలో సంచీ నువ్వూ... ఇదేనా రావడం ?"

నాకు నవ్వొచ్చింది "ఇదా ? – రావడం కాదు; ఇది వెళ్ళిపోడానికి ప్రయత్నం. రెండ్రోజులైంది వచ్చి. పరీక్ష కని వొచ్చాను."

"సెలవు లేదా ?"

"ఉందికాని పరీక్షైంది ఇవాళ వెళ్ళిపోదామని–"

"ఓస్! వెళుదువుగాని లెద్దూ! మా ఇంట్లో రెండ్రోజులుండెళ్ళు. అసలెప్పుడూ వొచ్చేవేకాదు... ఇక్కడిదాకా వొచ్చి మా యింటికి రాకుండా ఎలా వెళ్ళిపోతావోయ్!"

"ఈ మారెప్పుడేనా వొస్తా లెద్దూ. బెజవాళ్లోనే గదా ఉన్నాను!"

"ఇన్నాళ్ళొచ్చేవ! ఇప్పుడెళ్ళిపోతే ఇంకొస్తావ! ... ఏమిటో– అన్నీ మాయమాట్లు."

"మీ పాప నడుస్తోందా ?"

"ఏదీ, నువ్వొచ్చి చూస్తేగా, అసలు ?"

"అసలేదీ? నీతో రాలేదేం? ఇంటి దగ్గిరొదిలేసేటంత పెద్దది కాదనుకుంటానే!"

"సా... రే!... దాన్ని బజారుకి తీసుకొచ్చి నేనెక్కడ భరించన్రా బాబూ! ప్రాణాలు పీకెయ్యదూ. బజారంతా కొనీమని! – ఇవాళ తీసుకు రావలసింది. నువ్వొస్తున్నావని తెలుస్తేను! – తడాఖా చూపించేది..."

శాంతని అంత వేగిరం మళ్ళీ చూస్తాననుకోలేదు.

"అది సరేలే పే–మీ ఆయనకి ద్రోణాచెలం లోనో, ఎక్కడో కదే, పని ?"

"అంతేలే. మేం ఎక్కడ జ్ఞాపకం వుంటాం, నీకు! ద్రోణాచెలం నించి గుంటూరుట్రాన్స్ఫరయ్యేక కాకినాడెళుతూవుంటేఆ వేళనువ్వు ఏలూర్లో కనబడి–"

"జానాను !"

శాంతని అసలు నే పెళ్ళిజేసుకోవలిసింది. నాకది వేలు విడిచిన మేనమామ కూతురు. చిన్నప్పుడందరూ మమ్మల్ని మొగుడూ పెళ్ళాలంటూ గోల చేసేవాళ్ళు. శాంత వాళ్ళ నాన్నకి ఒకర్తే కూతురు. నేను వాళ్ళ ఇంట్లోనే బి. యస్సీ. వరకూ చదువుకున్నాను.

చిన్నప్పట్నుంచీ దాన్నీ నన్నూ మొగుడూ పెళ్ళాలని ఎంత తరుచుగా అనే వాళ్ళంటే నన్ను మీరు మీరంటూ మన్నించడం అలవాటు చేసుకుంది శాంత.

బొత్తిగా తేడా లేదని – దానికి నాకూ విణ్ణార్థమే, వార – పెళ్ళి చెయ్యలేదు.

ఇంకొక చిత్రమైన సంగతి ఏమిటంటే చిన్నప్పట్నుంచీ మమ్మల్ని అందరూ అలా అనడం మూలాన్నీ, నాతో చనువు తప్పనిసరిఅయిపోడాన్నీ "మొగు"డంటే బావే నన్న నమ్మకం వొంటబట్టి ముద్రపడిపోయి వేరే మనిషితో పెళ్ళంటే ఏమీ అర్థం గాలేదనుకుంటాను. వాళ్ళాయన పెళ్ళి చూపులకొచ్చి. చూసివెళ్ళి అంతా రైటు చేసుకు వెళితే; 'మరి బావకిచ్చి చేద్దామనుకున్నారు కదే అమ్మా; బావ నన్ను చేసుకోనటున్నాడా ?' అని అడిగిందట; పద్దెనిమిదేళ్ళ శాంత. ఇది ఆ అమ్మలక్క ఈ అమ్మలక్కల మధ్య ప్రచారమై వాళ్ళాయన చెవిని కూడా పడిందని గొడవగా చెప్పుకున్నారు. శాంతకి మొగుడంటే ఇష్టం లేదంటూనూ.

మాట్లాడుకుంటూ బజారు తిరిగి ఇంటికొచ్చేం. నాకు కొంచెం ఇబ్బందిగానే వుంది. శాంత మొగుడూ నేనూ ఎన్నడూ కలుసుకోలేదు. నేను ఫలానా అని తెలిస్తే ఆయనేమనుకుంటాడో–!... అయినా ఆ ప్రశ్న శాంతనెలా అడగడం! —మాట్లాడకుండా దాని వెనక నడిచి, ఇక ఇల్లు చేరమని తెలిశాక "అది కాదు శాంతా! నేనెప్పుడూ ఆయన్ని చూళ్ళేదే !" అన్నాను.

"చూడ పోతే ఆయనకి తెలీదనుకున్నావ్వా? నిన్నక్కడ నిలబెట్టి ఇతనెవరో చెప్పకోండి చూద్దాం అంటే ఆయన మీ రమాకాంతం బావ కదూ, అంటారు ఠకీమని! తెలుసునా ?"

పిల్లని ఇంటిగల వాళ్ళకి అప్పజెప్పి

నచ్చింది. దాన్ని తీసుకొచ్చింది. వీళ్ళ మేడమీద వాటా.

మెల్లిగా పర్స్‌లోంచి తాళం తీసింది "మీ ఆయన ఇంట్లో లేరా ?" అన్నాను. "ఇంట్లో కాదు. ఊళ్ళోనే లేరు ఇందాక మూడుగంటలబండికి రేపల్లె వెళ్ళేరు. మళ్ళీ రేపొద్దుటకొస్తారు ... అయినా, అదేదో సామ్యం చెప్పినట్టు ఆయనుంటే నేను బజారు కెళ్ళడమెందుకూ ?"

"అరె ! అయితే ఎందుకు, నన్నిక్కడ దాకా వెంట బెట్టుకొచ్చేవు ! పోనీ ఆయన్ని చూసొచ్చుకదా అని నేనొచ్చేను !"

"ఇప్పుడు మాత్రం ఏం పోయింది రాత్రుండు; రేపొద్దుట్న కాయనొచ్చేస్తారుగా !"

చీకటి పడుతోం[redacted] బాబూ—అనుకుంటున్నాను.

వాళ్ళమ్మ తెచ్చిన చాక్లెట్లు అంతా అయిపోయినట్టున్నాయి. "నువ్వేం తెచ్చావోయ్ !" అంటూ శాంత కూతురు నామీదికి గెంతింది.

"వెర్రితల్లీ నీ సంగతే జ్ఞాపకం లేదే నేనేం తేలేదమ్మా" అన్నాను.

"ఇప్పుడెల్లితే" అన్నది, ఆ పాప.

"అయిందా, నీ పని !" అని శాంత నవ్వింది.

"మొత్తానికి తల్లికి కూతురే నేవ్ అని శాంతని పరిహాసంచేసి; "ఇదొకర్తేనా, ఏమిటీ ?" అన్నాను.

"ఆఁ—ఇప్పటికి ఇదొక్కర్తే బాబూ నా పీకల మీదికి ! చాలు ! ఇరవైమంది పెట్టు !... నీకు ?"

"ఒక 'డు' !"

"పోన్లే—నీకూ నాకూ గాకపోయినా వాళ్ళిద్దరేనా —" అని గబుక్కున నాలిక కరుచుకొని - "వెధవలు వీళ్ళిద్దరూ అన్నా చెల్లెళ్ళవుతారు గాబోలు. మీ వాడు దీనికన్నా పెద్దేనా, అసలు ?" అంది శాంత.

తను బజార్నించి తెచ్చినవన్నీ వే పెట్టుకుంటోంది శాంత. ఎన్నాళ్ళకి చూసినా కొత్త మనిషిలాగ లేనేలేదు. అంతా పాతమనిషే; అంతా జ్ఞాపకాలే. చూస్తేకాదు చూడకుండానే జ్ఞాపకం రావలసిన ఘట్టాలు; దానికి నాకూ మధ్య వి. శృంగారం జీవితంలో ఒక భాగంగా నిరూపించుకొని అమలు పరుచుకోగల స్త్రీలుంటారని నేను శాంతని చూసే తెలుసుకున్నాను.

వాళ్ళాయన సరసుడైతే మహా సుఖపడుతూ వుండాలి.

వాళ్ళింట్లో నేనుండి చదువుకుంటున్న రోజుల్లో—మొగుడిని కదా అని నేనెప్పుడూ ప్రత్యేకమైన చొరవ తీసుకోలేదు, పరిహాసాలు చెయ్యడం వరకేగాని స్పర్శలూ వస్త్రాపహరణాలు లేనే లేవు.

నాకు బి. యస్సీ. ఫైనలియరు పరీక్షలప్పుడు వాళ్ళమ్మా నాన్నా ఎక్కడికో పెళ్ళికి వెళ్ళేరు. దానికి యస్సెస్సెల్సీ పరీక్షలు.

"బుద్ధిగా చదువుకోండి, వేషాలు వెయ్యక. రెణ్ణాల్లలో [illegible]మనాథం పెళ్ళుంది. అప్పుడు చూదురుగాని బంధువులందర్నీనూ" అని మమ్మల్నిద్దర్నీ వొదిలి వెళ్ళేరు.

అంత పెద్దయింట్లో మేం ఇద్దరం విడిగా రెండు రోజులుండవలసీ, వండుకు తినవలసీ వచ్చింది.

ఇద్దరం ఈ మళ్ళీ కలుసుకున్న నాటికన్నా పదేళ్ళు చిన్నవాళ్ళం.

లోపల బులబాటంగా వున్నా శాప ప్రయానికి ధైర్యం చాలని రోజులన్న మాట, అవి.

మేం అప్పటికింకా, ఎప్పుడో ఓ ఇంటివాళ్ళు కావలసిన వాళ్ళమే; అందరి దృష్టిలోనూ కూడాను.

సరే; మొదట్రోజేమీ కాలేదు. ఏదో తెచ్చిపెట్టుకున్న హుషార్‌తోటీ, మర్యాదతోటీ కాలం గడిపేశాం

రెండోరోజు మధ్యాహ్నంనించీ ఇద్దరికీ ఏమీ తోచడం మానేసినట్టుంది. నేను చదువుకొంటూ మేడ మీదివరండా మీంచి చూద్దం. శాంత కింది వసారాలో నేను చూసీచూడ్డంలోనే కనబడేటట్టు పుస్తకం పట్టుకొని మేడమీదికి చూస్తూ వుండడం.

నువ్వుదొంగ అంటే నువ్వే దొంగ అన్నట్టుగా చూసుకోడం.

ఇద్దరం దొంగలమే అని ఇద్దరికీ తెలిసిపోడమే; లోపల ఇద్దరం తియ్యటి బాధపడిపోడమే.

"నీ పరీక్ష ఈ ఏడాది సున్నా" అని నేనంటే—

"నీ కెలాగూ సెప్టెంబరు తప్పదూ" అని శాంత అన్నాది.

సాయంత్రం ఏడయ్యేసరికి వంటుచేసేసింది శాంత. మార్చి నెల ఎండలు. సబ్బు సగానికి అరగదీసి శుభ్రంగా "ఒళ్ళు కడిగేసుకొని" దానికి నచ్చిన బట్టలు కట్టేసుకుంది.

వేణ్ణీళ్ళు దండుగైపోతున్నాయన్న మిషతో అలవాటు గాకపోయినా నన్నూ స్నానం చేసేమంది.

ఎండాకాలం సాయంకాలం, మైసూర్ శాండల్ సబ్బుతో వేణ్ణీళ్ళస్నానం ఒక ప్రత్యేకమైన అనుభవం — ఇప్పట్నుంచే నాకు.

ఎడ్వర్‌టైజ్‌మెంటు కాదు. అలవాటైన వాసనే ఒక అనుభవం లాంటిది. మీకు ఇది కాకపోతే ఇంకొకటి; ఇంకో లాంటి దుండొచ్చు.

మజ్జిగ ఒలికిపోయాయని పాలుపోడ్చి అన్నం పెట్టింది.

అన్నం తిని నేను మామూలుగా మేడెక్కి వెళ్ళిపోతూ ఉంటే "నన్నొక్కర్తినీ వొదిలేసి వెళ్ళిపోతున్నారు కదూ" అంది గోముగా.

"సారీ" అని తనభోజనం అయిపోయేదాకా ఉండి సామాన్లు సర్దడంలో సాయంకూడా చేసేన.

మేడమీదికొచ్చి తమలపాకులూ, చెక్కలూ, సున్నం అవన్నీ అక్కడ టేబిలు మీద పెట్టింది; భావగర్భితంగా.

కిళ్ళీలు బజార్లో కెళ్ళి వేసుకోడం

[illegible] రోజూ అనుభవమే అయినా ఇంటిలో తమలపాకు లేసుకోదలుచుకునేది ఒక ప్రత్యేక డిగ్రీ పొందడం లాంటిది. దానికి మేం అప్పటికి ఇంకా చిన్నవాళ్ళమే. పెళ్లికానివాళ్ళంతా చిన్నవాళ్ళే.

ఇంటిలో తమలపాకు లేసుకోడానికి వయసుతో నిమిత్తంలేదు. పెళ్లి కావడమే ప్రధానం.

ఎక్కడా వ్రాయబడని ఆ నికార్సయిన నిబంధనకి మేం అప్పటిదాకా కట్టుబడే ఉన్నాం. చాలామంది ఉంటారు కూడానూ.

నా కప్పటికే అదర వైపరీత్యంతో చేతులుంగల చిన్నపాలైంది.

దీపం దగ్గిర మళ్ళీ దాగుడుమూతలు ప్రారంభం. చదువుతున్నట్టు నటించడం. 'నా వైపు చూడకు' అనడం. వెధవపాఠం కంఠతా రావడాని కేడిపిస్తున్నా దని [illegible]. నే నేమయినా అనేసరికి [illegible] అన్నీ ఒచ్చేసినట్టు అని విసిరి కొట్టడం.

[illegible] దవగానే 'ఇహ లైటుతీసేసి పడుకుందురూ బాబూ' అని లేచి పోయింది.

అర్ధరాత్రి తెలివొచ్చి చూస్తే శాంత, తన మంచాన్ని నా మంచానికి తగిలేటట్ట దగ్గరగా వేసుకు పడుకొని ఉంది. భయం వేసి దగ్గిరిగా ఈడ్చుకుందను కున్నాను.

పొద్దుట మొహం కడుక్కొనేసరికి కాఫీ అందిస్తూ 'యక్షప్రశ్నల్లో వోటి అడుగుతాను చెబుతారూ, బావా!' అంది.

"ఏమిటే అదీ?" అన్నాను, హుషారుగానే.

"వెళ్ళిపోయిందీ; మళ్ళీరాదుట ఏమిటదీ?"

"ఏమోనే. దాంట్లో వెంటనే రాస్తా డనుకుంటానే; చూడ్రాదు?"

"ఓస్, ఇంతేనా, తెలివి? నేచెప్పనా? కాలం!' అని గిర్రున తిరిగి వెళ్ళిపోయింది.

ఆ తరవాత, నా కెన్నో సార్లు ఆ సందేశం మేలు చేసింది. "కాలం!... వెళ్తోంది!" అని స్ఫురించగానే చెయ్యవలసిన పని వెంటనే మేలుకొని చేసేసుకొనేవాడిని.

ఎలాంటి సందర్భంలో చేసిన వుపదేశం! అని ఆశ్చర్యపడేవాడిని కూడా.

ఇంకోసారి—

వాళ్ళ పిన్నికూతురి పెళ్ళికి వెళితే — పెళ్ళిలోనే "కార్యం" ఏర్పాటు చేశారు; అమ్మలక్కలు సరదాగా అక్కడ చేరేరు, గలభా చెయ్యడానికి.

పేకాట మూకలూ, పని మీద ఉండే వాళ్లూ, సందళ్ళన్నీ తగ్గేయని సినిమాలకి, షికార్లకి జారుకున్నారు. ప్రయాణాలవుతున్న వాళ్లు సరేసరి.

నేను ఏదో పుస్తకం దొరికితే మూల గదిలో కూర్చుని పరుపుచుట్టబెట్టి గోడకి చేరేసి దానిమీద ఆనుకొని చదువుతున్నాను. నిశ్శబ్దంగా ఉందేమో జోరుగా వెళ్ళిపోతోంది.

ఎక్కడినించొచ్చిందో, శాంత; నిశ్శబ్దంగానే వచ్చింది. "అమ్మ దొంగా! ఇక్కడా, ఉన్నావు?" అంటూ పలకరించింది.

నేను సర్దుకొని కూర్చున్నాను.

అప్పటికి రాత్రి తొమ్మిది దాటింది.

"చూసేవా, సందడంతా ఎలామాయమైపోయిందోను! ఎక్కడా పిట్ట మనిషి లేదు! అనకూడదుగాని ఈ సమయంలో ఎవరేనా దొంగాడు పడ్డా చూసేవాళ్ళు వుహూ లేరు!" అన్నాను.

"సరేలే. దొంగాడంటావు! ఇంకో శేదేనా అయితే మరింత—" అని అర్ధోక్తిలో ఆగిపోయి పకపక నవ్వసాగింది శాంత.

పూర్తిచెయ్యడం అనవసరం.

అప్పటికి శాంత పెళ్ళయి ఏడాది దాటింది. అప్పుడే యింతలాగ గిడస దేరిపోయిందా అని నేను ఆశ్చర్యపడుతున్నాను.

'ఏమంటావు! ఇప్పుడు ఎవ రెవరు ఎక్కడెక్కడున్నారని ఎవరేనా లెక్కబెట్టుకుంటూరా అని!' అన్నది, శాంత.

మరోసారి...

నా పెళ్ళిలో—

స్థాలీపాకం అయిపోయింది; ఇహ ఇప్పట్లో తతంగమేదీ లేదు; పెళ్ళికుమారుడుగారు కావాలంటే కొంచెం విశ్రాంతి తీసుకోవొచ్చు అన్నారు.

వెళ్ళేను. నాకని ఓగది వుందిగా. అందులో మంచంమీద తల వాల్చాను. అయిదునిమిషాలు నిద్రకోసం అటూ ఇటూ దొర్లాను. నిద్దర పట్టీ పట్టడం. నిద్రా మెలకువల సంధి.

తపీమని తలుపు తెరుచుకుంది. ఎవరో చూదామన్నా, నిద్దరొచ్చే కళ్ళు. తెరవడానికి సాధ్యమైనా యిష్టపడని కళ్ళు. తెరుస్తే నిద్ర దూరమై మళ్ళీ ఎంత ప్రయత్నంగావాలో!— అదీ ఆ అవస్థ.

ఒచ్చిందెవరో స్త్రీ.

తలుపు గడియ వేసింది.

అవుతున్న చప్పుడును బట్టి జరుగుతున్న దేమిటో తెలిసింది.

శివశివా అనుకున్నాను.

నిద్ర తేలిపోయింది. కుతూహలం కళ్ళుతెరవమంటోంది. కళ్ళు ఎవరై ఉంటారో, ఎంత అపచారం జరుగుతుందోనని భయపడుతున్నాయి.

నేను నిద్రపోతున్నా నన్న ధైర్యంతో ఆ స్త్రీ ఈ గదిలో బట్టలు మార్చుకొంటోందని స్ఫురించింది. ఆ ధైర్యంతోనే తీరుబాటుగా బట్టలు మార్చుకుంటోదన్నమాట. ఆ స్త్రీ ఎవరైదీ నేను తెలుసుకోవాలి!

ఒక్క మూలుగు మూలిగాను; వార్నింగ్ ఇచ్చినట్లు.

కళ్ళు తెరిచాను . . . ఇంకెవరు— శాంతే!

"బుద్ధిమంతుడివే లేవోయ్, బావ!" అని ఓ చేతిలో కుచ్చెళ్ళు పట్టుకుని, ఓ చేత్తో నా బుగ్గమీద చిన్న దెబ్బవేసి; "సారీబావా! నిద్దర పాడుచేసేను!" అని చరచరా వెళ్ళిపోయింది.

ఈ మూడు ఉదంతాలతోటీ శాంత

మీద మీ గౌరవాన్ని పోగొట్టానని మీరనుకుంటే అది నా దురదృష్టం.

లలిత రసవత్తర శృంగార సంభాషణలకీ చేష్టలకీ శాంత ఇవ్వగల స్థానం మీకు నిరూపిద్దామని నా ప్రయత్నం.

మరొక్క సంగతి. ఈ అనుభవాల అవకాశాల తీపిని శాంత నా కివ్వడాని కున్న కారణం ఇంకెవరికైనా ఇవ్వడానికూడా ఉంటుందని నా కనుమానం లేదు. ఈ లోకంలో శాంత శృంగారం కోసం పరువు పోగొట్టుకుందికీ అలా ఎన్నిసార్లు పోగొట్టినా మన్నించి మళ్ళీ అవకాశం ఇవ్వడానికీ సిద్ధపడ్డం ఒక్క నా దగ్గరే అని నాకు తెలుసు.

పిల్లని ముచ్చటగా ముస్తాబు చేసింది. తనూ సాధ్యమైనంత ఆధునిక పద్ధతిలో — అంటే ఇంకో వీసం ఎక్కువైతే ఎబ్బెట్టుగా ఉండేటంతలా — తయారైంది. పొట్టి జాకెట్టు, వెనకాతల స్క్వేర్ కట్, ఏ పరిస్థితిలోనూ వీపుమీద ఉండని పైట, చెంగు జబ్బకింది కొచ్చేసి దాక్కుంది. పల్చటి జాకెట్లోంచి శరీరకాంతి స్ఫురణాత్మకంగా కనిపిస్తోంది. తెచ్చిన నిం పువ్వులన్నీ తనే పెట్టేసుకొని, ప్లాస్టిక్ పువ్వు మాత్రం కూతురికి పెట్టింది.

'మా ఆయన రాత్రిపూట మజ్జిగే కోరు. పాలున్నాయి పోసుకుంటావా, పుచ్చుకుంటావా?' రాత్రౌ క్షీరాన్న భోజనమ్... ఆయుర్వృద్ధి కాబోలు—

డాబామీద తెల్లారుజామున మంచు కురుస్తుందని నాకూ లోపలే పక్క ఏర్పాటు చేసింది. వాళ్ళపాపని వేరే చిన్న మంచంమీద పడుకోబెట్టి, ఒకే సైజు, ఒకే ఎత్తున్న మంచాలు రెండిటి మీద మా కిద్దరికీ పక్క లేసింది. వాటిని విడదీసి, మధ్య చిన్న స్టూల్ మీద కిరసనాయిల్ బుడ్డి దీపం పెట్టింది.

అంతా బాగుంది గాని మధ్య ఆదీపం అస్టూలూ నాకు నచ్చలేదు.

శాంత నాకేదో అన్యాయం తలపెట్టినట్టూ, ఆ బుడ్డిదీపం నన్ను అసిధారా వ్రతం చెయ్యమన్నట్టూ బాధపడసాగాను. అన్నీ సర్దుతూ హడావుడిగా గదంతా తిరుగుతోంది శాంత.

శాంత తల్లోని మల్లెపువ్వుల వాసన, వస్తువులు సర్దటంలో పుడుతున్న గాజుల చప్పుడూ, విశేషించి గదంతా తిరుగుతున్న మంచుముద్దలాంటి ఆమె దేహకాంతీ నాలోని అత్యాశా శిఖరాన్ని పంచేంద్రియాలద్వారా మేల్కొలుపుతున్నాయి. దీనికి శాంత పూర్వ ప్రవర్తన సగం కారణమైతే కావచ్చుగాని, రమాదేవి నేటి ప్రవర్తన మాత్రం సగానికెక్కువ కారణం.

ఇంతాచేసి, ఆయన ఊళ్ళో లేని ఈరాత్రి నన్ను శాంత ఇలా ఆహ్వానించి ఇలా అవమానించడానికని స్ఫురించి ఇదేదో నా చాతనైనతనానికి సవాలుగా కనబడింది. ఆ మాత్రం దానికి సాయంత్రం నుంచీ నాతో తను రకరకాల సరసోక్తులాడడ మెందుకు?

నాకు డాబా మీదనో, మధ్యగదిలోనో, వేరేగా పక్క ఏర్పాటుచేసి, ఈపాటికల్లా మధ్య తలుపు బిగించి కిటికీ ద్వారా సంభాషణ సాగిస్తుంటే సమస్య తీవ్రత తగ్గుతుందని అనిపించింది.

ఏమాటా అనడానికి శాంత పరాయిదై పోతున్నట్టు బాధగా ఉంది.

'కూచో! ఇప్పుడే వస్తాను' అని శాంత మధ్యగదిలో కెళ్ళింది. ఆమాటతో నేను మేల్కొన్నట్లయింది.

నాలో విద్యుత్తు ప్రసరించింది. శాంత పరాయిది కావడానికి వీల్లేదు. నన్నెన్నిసార్లయినా సరే వేళాకోళం చేసుకోనీ, కాని నన్ను ఒక్కసారికూడా అవమానం చెయ్యడానికి శాంతకి అధికారంలేదు!

గబ గబా మధ్య గదిలో కెళ్ళాను.

అక్కడ శాంత చీర మార్చుకుంటోంది. దీపం వెల్తుర్లో తన తనూ శోభను నేను చూడడం శాంత సహించలేకపోయిందనుకుంటాను. దగ్గరేవున్న స్విచ్ ఆఫ్ చేసేసింది.

ఎవరెంత దూరం జరిగామో తెలియదు. మరుక్షణం శాంత నా చేతుల్లో వుంది. కడుతూ కడుతూవున్న చీర శాంత చేతుల్లో వుంది.

అంతే. ఆనిశ్శబ్దంలో ఏదో మాలిన్యం వుంది. అది శృంగారం కాదు. కానిది నేనక్కడ తీసుకోలేను. శాంత శరీరం, అందుకే, వెయ్యి సూదులు గుచ్చినట్టు నన్ను బాధ పెట్టసాగింది. 'బావా' అన్న శాంతస్వరం, అంమకే కఠోరంగా వినపడ్డాది. తటాలున విడిచి విడిపించుకుని ఇవతలకి వొచ్చేశాను.

ఎనిమిది ముప్పావయింది. ఇంకా లాస్టు బస్సుంటుంది.

* * *

ఇంటికి చేరేసరికి తొమ్మిదిముప్పావయింది. రాధ నాకోసం ఎదురుచూస్తూ దీపం వేసుకుని వుంది; కళ్ళల్లో, గదుల్లో.

'అన్నం తిన్నావా?'

'ఆఁ. ఇప్పటిదాకాచూసి ఇప్పుడే తిన్నాను. మీరో?'

'తినే బయల్దేరాను. జగ్గుగాడినీ అమ్మకి అప్పచెప్ప సినిమా కెళదాం బయల్దేరు!' అన్నాను.

రాధకి నవ్వొచ్చింది. అందులో శాంత ఎగతాళీ, రమాదేవి కవ్వింపుకాక ఇంకా ఏవో కనబడ్డాయి.

'ఇప్పుడేమి సినిమా లెద్దురూ; దేశాలన్నీ తిరిగొచ్చి? రేపటిదాకా ఉండదా ఏమిటి, ఆ సినిమా ఏదోను! రెంటో అటు, అందులోనూ. నిద్దరే కాగలేనేమో!'

'మరేం చచ్చిపోవులే. బయల్దేరు!' అన్నాను.

మళ్ళీ అనుమానంగా చూసింది.

'బయల్దేరుతున్నావా లేదా?' అన్నాను చిరాగ్గా.

తుళ్ళిపడిందిరాధ. 'అబ్బ! వొస్తున్నానండీ. ఏమిటా తొందర! కూచోనైనా కూచోకుండా వొచ్చిన మనిషివొచ్చినట్టే సినిమాకా? ఇంతకీ పరీక్ష లెలా చేశారు? ఉద్యోగం నిలబడుతుందా లేక యథా మూషిక మూషికా' అవుతుందా?'

'పోవే పిచ్చిదానా? అపశకునాలూ నువ్వూనూ. ఇంతవరకూ ఏ పరీక్షా ఫెయిలవలేదు; ఇదీ అపను-అసలందుకే, ఇదంతా!'

ఆనాడు మనసుకి కలిగిన మత్తు అలాంటిది. రాధని సినిమా చూడనివ్వలేదు. గాథాలహరితో సరిపోయింది. శేషించిన రాత్రి ఆమెని నిద్దరా పోనివ్వలేదు-శృంగారలహరిలో మునిగిపోయింది.